## బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



గ్రామస్తులు, నాయకులు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

నేరడిగొండ, నవంబర్ 21 : మండలంలోని రాజులతండా గ్రామానికి చెందిన వంద మంది బీజేపీ నాయకులు, గ్రామస్తులు నేరడిగొండలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని అందుకు బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఒకసారి గమనించాలన్నారు. గతంలో పనిచేయని కాంగ్రెస్, బీజేపీలు ఇప్పుడు వస్తున్నాయని ఆ పార్టీలను నమ్మవద్దని ప్రజలకు చెప్పారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానకసింగ్, సరిచంద్, ప్రతాప్‌సింగ్, మేర్‌సింగ్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.


## స్కీంలు కావాలా? కాంగ్రెస్ స్కాంలు కావాలా?



తాంసి : చర్లపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

తాంసి(తలమడుగు), నవంబర్ 21 : ఉమ్మడి రాష్ట్రాన్ని 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ అభివృద్ధిని విస్మరించి కుంభకోణాలకు పాల్పడ్డది, కానీ సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో అనేక పథకాలు అమలు చేయడంతో అన్ని వర్గాలకు మేలు జరిగింది, ప్రజలు ఆలోచించాలి స్కాంలు చేసే కాంగ్రెస్ కావాలా? స్కీంలు తెచ్చిన బీఆర్‌ఎస్ కావాలో తేల్చుకోవాలని బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ పిలుపునిచ్చారు. మంగళవారం తలమడుగు మండలంలోని రత్నాపూర్, చెర్లపల్లి, తొక్కిగూడ, షేర్‌గూడ గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారుతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాదవ్ అనిల్ మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో కాంగ్రెస్ నాయకుల వివక్షతోనే తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేవలం రూ.200 పింఛన్ ఇచ్చి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. మౌలిక వసతుల కల్పనలో విఫలమైందని దుయ్యబట్టారు. కానీ ఇప్పుడు హస్తం పార్టీ నాయకులు ఓట్ల ముందర ఊర్లళ్లకు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అంటూ మాయమాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. వారిని నమ్మి పొరపాటున ఓటేస్తే మన బతుకులు ఆగమవుతాయన్నారు. పింఛన్లు పెంచిన, రైతుబంధు, 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని హామీలతో పాటు ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేశ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు గోక జీవన్ రెడ్డి, అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, జిల్లా నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎల్మా శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌లు అబ్దుల్లా, సాకి ఆనంద్, గోక భూమారెడ్డి, నిమ్మల సుదర్శన్ రెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కాల్వ మల్లేష్ యాదవ్, బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నిట్యాడి గంగాధర్, గోక ప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ రాజేశ్వర్, ఎంపీటీసీ ఎలుగు చంటి, మాజీ ఎంపీటీసీ బాదూర్ నర్సింహులు, జువ్వాక ఉత్తమ్, నిమ్మల గజానన్, యువ నాయకులు అల్లూరి సతీశ్, ప్రవీణ్, కుమ్మరి భూమన్న, ఆది రాజు, గంగన్న, శంకర్, నర్సింహులు, మేకల రవికాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు గెలిపిసాయి



లచ్చింపూర్(బీ)లో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకులు

ఇచ్చోడ, నవంబర్ 21 : అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ గెలుపునకు నాంది అని పార్టీ మండల ఉపాధ్యక్షులు సునీల్ తెలిపారు. సిరికొండ మండలం పొచ్చంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లచ్చింపూర్(బీ)లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఉత్తమ్ వెంకట్ పటేల్, పోశెట్టి, హరిప్రసాద్, విజయ్, గణేశ పాల్గొన్నారు.



ఇచ్చోడ: బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న నాయకులు



గుడిహత్నూర్: డోంగర్‌గామ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# వారెంటీ లేని గ్యారెంటీలను ప్రజలు నమ్మరు

- జాదవ్ అనిల్‌కు మద్దతుగా గ్రామాల్లో తిరుగుతూ ఇంటింటికీ బీఆర్‌ఎస్ నేతల ప్రచారం



తాంసి: గిరిగామలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ గొడం నగేశ్

తాంసి, నవంబర్ 21 : సీఎం కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉన్నదని, వారెంటీ లేని పార్టీల గ్యారెంటీ లను వారు నమ్మరని మాజీ ఎంపీ నగేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని వామన్ నగర్, అంబుగాం, గిరిగామ, లింగూడ, అట్నంగూడ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు వన్నెల అశోక్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు చేయనోళ్లు.. ఇక్కడ చేస్తరా..? ఒకసారి ఆలోచించాలి. మన బతుకులు ఆగం చేసేందుకే వాళ్లు వస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి, వైస్‌ఎంపీపీ ముచ్చ రేఖ– రఘు, సర్పంచ్‌లు సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, గజానన్, అండె అశోక్, అలాలి జ్యోతి నర్సింగ్, భరత్, బీఆర్‌ఎస్ నాయకులు లింగారెడ్డి, కాంత్ రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ గోవర్ధన్ రెడ్డి, విలాస్, గడుగు గంగన్న, సంజీవ్, పరమేశ్, వెంకట రమణ, మహేందర్, నాగిరెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పాలన

బోథ్, నవంబర్ 21: అభివృద్ధి, సంక్షేమ బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలను నేరుగా అందించిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే, సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు . నాడు చేయని అభివృద్ధి నేడు గ్యారంటీగా అమలు చేస్తామని చెబితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మరో బృందంలో సర్పంచ్ సురేందర్‌యాదవ్, అల్లకొండ ప్రశాంత్, సుభాష్, బొడ్డు శ్రీనివాస్, సోలంకి సత్యనారాయణ, తూం సూర్యం, వెంకటేశ్, రాకేశ్, రవి, మల్లేశ్, ఇమ్రాన్, ఓస సాయి పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే

బజార్‌హత్నూర్, నవంబర్ 21: కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఓటేస్తే రాష్ట్రాన్ని ఆగం చేస్తారని బీఆర్‌ఎస్ మండల యువజన సంఘం అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ ప్రజలకు సూచించారు. మంగళవారం మండలంలోని మహదేవునగర్, చందునాయక్ తండా, వంజరభూతాయి గ్రామల్లో సర్పంచ్‌లు పడ్ జ్ఞానేశ్వర్, అనిత ఆధ్వర్యంలో గడగడపకూ వెళ్లి నమూనా ఈవీఎంతో కారు గుర్తు అభ్యర్థి అయిన బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు ఓటు వేసి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కానిందె ఉద్దోవ్, జానార్దన్, రమణ, కిశోర్, భోజన్న, చిట్టిగౌడ్, చాకటి మహేశ్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గుడిహత్నూర్ మండలంలో..

గుడిహత్నూర్, నవంబర్ 21 : మండలంలోని డోంగర్‌గామ్, ముత్నూర్ గ్రామాల్లో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు జీ తిరుమల్‌గౌడ్, జిల్లా, మండల నాయకులు జాదవ్ రమేశ్, సర్పే సోంబాయి ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మారుతి, ఆశన్న యాదవ్, ఎండీ గఫార్, దోమకొండ సుధాకర్, మాధవ్, రావణ్‌ముండె, గోకుల్, పాటిల్ రాందాస్, ససానే సిద్ధార్థ్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చోడలో..


ఇచ్చోడ, నవంబర్ 21 : మండల కేంద్రంతో పాటు ఇచ్చోడతండాలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాడ్గె సుభాష్, బీఆర్‌ఎస్ నాయకులు దయాకర్, రమేశ్, పాండు పాల్గొన్నారు.

### నేరడిగొండ మండలంలో..

నేరడిగొండ, నవంబర్ 21 : మండలంలోని దర్భ, దర్భతండా, రేంగన్‌వాడీ, సుర్దాపూర్, తేజాపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ విశాల్‌కుమార్, నాయకులు రాజేశ్వర్, ఆత్రం భీంరావ్, మదన్‌సింగ్, అడెల్లు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆదరించండి

సొనాల, నవంబర్ 21 : తొమ్మిదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిచాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ కోరారు. మంగళవారం సొనాల మండలం చింతల్‌బోరి, పుణ్యానాయక్‌తండా, పార్డి(కే) గ్రామాల్లో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, చింతల్‌బోరి సర్పంచ్ బుర్కే రాందాస్, పార్డి–కె సర్పంచ్ పార్వతి బాయితో కలిసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జమున–రాజేశ్వర్, సునీత–రోహిదాస్, బీఆర్‌ఎస్ నాయకులు సంతోష్, గణేశ్, బుర్కే గజానంద్, డోక్లె మారుతి, అభిలాష్, సుధీర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, శ్రీనివాస్, ఈశ్వర్, అమృత్ రావ్, భీంరావ్ పాటిల్, నరేందర్, సోమన్న, ఇందల్ సింగ్, గుర్జాల్ సింగ్, సత్యనారాయణ, శంకర్, కృష్ణ , గణేష్, రాజు, సంగ్రామ్, రాము, తదితరులు పాల్గొన్నారు.



సొనాల: చింతల్‌బోరిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్



బోథ్: ప్రచారం చేస్తున్న సర్పంచ్ సురేందర్‌యాదవ్



బజార్‌హత్నూర్: చందునాయక్‌తండాలో నమూనా ఈవీఎంపై అవగాహన కల్పిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు